
# కల్పనకాదు

## పోల్కంపల్లి శాంతాదేవి



'క్లళక్ ....కళక్!' మంచం చివర కూర్చుని శాంత అక్క దగ్గుతూంది. ఎదమీ చేతిని అదిమిపట్టి శరీరానికి. మనస్సుకు కూడా అసౌఖ్యంగా ఉంది నిద్ర అన్నది కనుచూపు కందకుండా దూరంగా పారి పోతూంది శాంతకు.

వేసవి రాత్రి. అంతా ఆరుబయట పడుకొన్నారు.

కొత్తగా నిర్మాణమవుతూన్న కృష్ణదేవరాయనగర్ కాలనీలో చివరికి ఒంటిగా ఉన్న ఇల్లు. దూరం దూరంగా ఇళ్ళు లేస్తున్నాయి గాని ఆ ఇంటి పక్కగా ఒక్కరూ కట్టుకోవడం లేదు. పగలంతా ఎలాగో గడిపివేసినా రాత్రిపూట బిక్కు బిక్కుమన్నట్టుగా ఉంటుంది. దెయ్యాల భయం లేదుగాని దొంగల భయం మాత్రం దండీగా ఉండిది. లోపల పడుకుంటే భరించ లేని ఉక్కపోత. ఇవతల దొంగల భయంతో నిశ్చింతగా నిద్రపట్టదు.

ఏదో, మూడు గదులున్న చిన్న ఇల్లు. రెండు పక్కల కాంపౌండు వాల్ లేదు. చెట్టూ చేమా మేకలవీ మేసిపోకుండా ఆకట్టే ఈ కంపాచేర్చి కంచెలా ఏర్పాటు చేశారంతే. వర్షర్తువులో అయితే పచ్చని మొక్కలతో నేత్రానందంగా ఉంటుంది పెరటితోట. మనుష్యులనే మాడ్చేసేట్టున్న వేసవి ఎండ ఏవోఒకటి రెండు దానిమ్మ, మల్లె పందిళ్ళలాంటివి తప్ప అంతా బట్టబయల్లా ఉంది.

హోరుమని వడగాడ్పు వీస్తూంది. దుమ్ము ధూళి రేగిపడి ఒంటిని చిరచిరలాడిస్తూంది ఇవతల రెండు లైట్లూ వెలుగుతూ పట్టపగలులా ఉన్నా దూరంలోకి చూస్తే కటిక చీకటి. ఇలా చీకటి రాత్రులవుతే ఇళ్ళ ఉనికీ కనిపించదు. మనుషుల అలికిడి కూడా కనిపించదు,

శాంత పిల్లలిద్దరూ ఆదమరిచి నిద్రలో ఉన్నారు.

నిత్యం అలవాటుగా కనుచీకటి ఉండగానే లేచి విరామం లేకుండా పనిచేసి అలసిపోయిన శాంత తల్లి ఓ పక్కచచ్చిన మనిషిలా నోరు తెరుచుకొని, సన్నగా గురక తీస్తూ పడవుంది. మరో ప్రక్క.

"ఉషో....ఉషో"ఎగపోతతో అయాసపడితూంది అంత అక్క,

"మరీ ఎగపోయకు. డొక్కలాడి ఎక్కువగా ఆయాసం పుడుతుందేమో !" అంది శాంత, ఇంట్లో పెద్దా చిన్నా అందరినీ ఒక ఊపు ఊపి వదిలింది ఎట్టపడెశం. వారంరోజుల నుండి శాంత అక్కను మాత్రం వడలడం లేదది. ఉన్నట్టుండి చలితో జ్వరం వచ్చేస్తుంది. మళ్ళా గంటా రెండు గంటల్లో తగ్గుతుంది. మూడు రోజులనుండి పడిశంతో దగ్గుకూడా పట్టుకొంది.

వృద్ధాప్యం పైబడుతూన్న మనిషి. ఏదివచ్చినా అశక్తతతోఎక్కువగా ఆయాసడిపోతూంటుంది. నిత్యం పోరాడుతూనే ఉంది శాంత. డాక్టరు దగ్గరరికివెళ్ళి చూపించుకు వద్దామని. ఉదయం పూట

కొంచెం తగ్గుదశలో ఉంటుంది కాబట్టి ఏం చేస్తుందిలే అన్నట్టు కూర్చుండిపోతుంది. రాత్రి చల్లపూట తన ఆయాసపడి ఇవతలి వాళ్ళకు నిద్ర లేకుండా చేస్తుంది. కొంచెం చిరాకుగా అనుకుంది శాంత.

"శాంతా!" భయకంపిత స్వరాన పిలిచింది శాంత అక్క.

లేచి దగ్గరికి వెళ్ళింది శాంత. క్రిందికి మట్టిలోకి గుచ్చి చూస్తూంది ఆవిడ.

"రక్తం పడింది."

అంత లావు గుండేదో వేగంగా దూసుకు వచ్చి గుండెను గుద్దినట్టుగా ఉలిక్కిపడింది శాంత. మట్టిలోకి చూడాలంటే భయమేసింది. "డాక్టరు దగ్గరికి వెళ్ళకపోతే కుదరదు. నువ్వు ఎన్నో చెప్పు. రేపు నిన్ను తీసుకుపోయి తీరుతాను."

"లాభం లేదులే. అయిపోయింది." అగరొప్పుతూంది.

లైట్ల వెలుగులో పీల్చివేసినట్లున్న ఆవిడ ముఖం చూస్తూంటే మనసు వికలమవుయింది శాంతకు. కన్నది అమ్మే అయినా పెంచింది మాత్రం అక్కే. ఆవిడకేదైనా తను సహించలేదు.

ఆవిడ అనారోగ్యం ఈనాటిది కాదు. ఆమె పాతికేళ్ళ వయసునుండి మోసుకు వస్తూంది రకరకాలయిన రోగాల్ని. తను బుద్ధెరిగిన నాటినుండీ ఆమె నిండు ఆరోగ్యంతో, నిండు సంతోషంతో తిరుగాడిన రోజు ఒక్కటీ చూడలేదు. ఏ డాక్టరుకూ ఆమె జబ్బేదో అందలేదు, మంత్రాలు కూడా వేయించారు. తగ్గలేదు. మామూలుగా మారణం కాని పెద్ద పిశాచం అని తేల్చారు మంత్రాలయ్యాలు. అప్పుడప్పుడూ ఏదో పూనినట్టుగా కూడా చేస్తూంది ఆవిడ.

ఇవతలివాళ్లు ఎదురు చెప్పకుండా నవ గలిగినట్టుగా, ఓపికగా ఈ కొట్టగలిగారంటే శాంత అక్క చెప్పే కధ కూడా ఒకటుంది. ఒక బ్రాహ్మణ స్త్రీ పిశాచమై ధనం దాచుకొనో. లేక నిండు చూలాలో, మరి) ఆది తనను ఆశ్రయించినట్టు (ఆవిడ తన భగవద్భక్తురాలినని. తన పూజా పునస్కారం చూచి ఈవిడైతేనే తనకు మోక్షం యిప్పించగలదని)ఎదుట ఒక వెదురు గడ పాతి ఐదురోజుల్లూ ఒక బ్రాహ్మడిచేత భాగవత పారాయణం ముగింప జేసి కొంతమంది బ్రాహ్మలకు అన్న సంతర్పణ పెడితే తనకు శాప విముక్తి కలుగుతుందని చెప్పినట్టు చెబుతుంది.

అలా చేయించగల శక్తీ లేదు. అలాంటి ఉదారతా లేదు శాంత బావగారిలో.

అయితే కావలసిన ఖర్చు కాకుండా పోలేదు, ఆయనగ్గారి జీతంలో సగం ఈ విడ వైద్యానికే తగలేశాడు. మొన్నటి మొన్న ఆయన రిటైర్డు హెడ్మాస్టరుగా పెన్షను దీసుగునేవరకు కుదేరలేదు అంటే. పెట్టిన ఖర్చు మనస్ఫూర్తిగా పెట్టలేదు కాబట్టి, గింజుకొంటూ గిల్లుకొంటూ పెట్టాడు కాబట్టి కుదరలేదంటూ నిరసిస్తుంది శాంత అక్క.

చివరికి ఫామిలీ డాక్టరువల్ల తేల్చబడింది. ఆవిడది హిస్టీరియా కేసని.

అదె రైటనిపిస్తుంది శాంతకు.

అతి సున్నితమైన మనసు ఆమెది. చిన్న విషయానికే కదిలిపోతుంది. నిరర్ధకమైన, అర్ధరహితమైన భావాలూ, అనుభూతులూ ఎక్కువ. తెలిసీ తెలియని విషయమైనా తనకు బాగా తెలుసని భ్రమ పడుతూంటుంది. అవసరం లేని అహం భావానికి తావిస్తుంది. ఆందోళనకూ, ఉద్రేకానికీ ఎంతమాత్రం స్థిరత్వాన్ని నిలుపుకోని మనసు.

ఒంటరితనం ఆమెను మరీ దుర్బలతకు లోను జేసింది.

శాంత వివాహాత్పూర్వం ఇంట్లో సభ్యులు ముగ్గురు. అక్క, బావగారూ, తనూ, తనకు తెలిసినంతవరకు బావగారు ఆమెతో మనసిచ్చి కాపురం చేయలేదు. ఏదో అవసరమైన సంభాషణ తప్ప అధిక ప్రసంగం ఎప్పుడూ జరిగేది కాదు. దైహికమైన బాధవల్లో, ధర్మమీద నిరసనవల్లో ఒక విధమైన మైన నిర్లిప్తతను తను అలవరించుకొంది ఆవిడ ఆవిడకు ఓ నలుగురు పిల్లలే ఉంటే? అది వేరుగా ఉండేది ఇంట్లో వాతావరణం అర్ధంలేని స్పర్ధలతో చెరో పక్క ముడుచుకు కూర్చొంటే ఒక విధమైన ఒంటరితనంలోనే పెరిగింది తను. ఒంటరితనంలో జీవితం తక్కువ. భావజగత్తు విస్తృతమై అందులో జీవించడం ఎక్కువ. ఏవో విచిత్రమైన భావాల్లో కొట్టుకు పోయేది తను. అలాగే అక్కయ్య భావజగత్తూ విస్తృతమైనదనే ఊహించగలదు. భావజగత్తుకు అధికంగా అలవాటుపడ్డవాళ్ళు వాస్తవానికి. చేదు నిజానికీ తట్టుకోలేరు, సమాధానపడలేరు.

న్యాయంగా సమాధానపడవలసిన వాటిలో కూడా అక్క బాధపడడం తనకు తెలుసు. బావగారిది విశ్వామిత్ర కోపం. చీటికిమాటికి విదిలింపులు. కసిరింపులు. తుడిచిపెట్టుకుపోతే బాధ లేదు, పెద్దగా షాక్ తింటుంది. ఆ దెబ్బతో వారం పది రోజుల దాకా పక్క విడువదు. మందు మాకులకు డబ్బు నీళ్ళలా ఖర్చయిపోతుంది.

ఇంటికి ఓ నలుగురు చుట్టపక్కాలు వచ్చినప్పుడు ఆవిడను పరిశీలించి చూచింది తను. ఏదో చైతన్యం కనిపిస్తుంది. సరదాగా మాట్లాడుతూ వాళ్ళతో కలసిమెలసి ఉండడానికి ప్రయత్నిస్తుంది జబ్బు మనిషిలా ఉండదు,

అందుకే అంటూండేవాడు తమ ఫామిలీ "డాక్టరు- ఆడే పాడే పిల్లల్లో ఆవిడను వదలాలి. జబ్బేదీ ఉండదిక" అని.

పిల్లలు ఎక్కడనుండి వస్తారు?

పెంచుకొన్న తనకు పెళ్ళి కావాలి. పిల్లలు పుట్టాలి. అక్క కోరిక అదే,కాని పెళ్ళక్కరలేదని భీష్మించు కూర్చున్నందువల్ల ఆవిడ కోరిక ఎలా తీరేను?

అబ్బా: అదంతా తలచుకుంటే హృదయం అసంతృప్తితో అసహనంతో వేగిపోతుంది.

చిన్నప్పటినుండి అదో రకమైన వింత మనస్తత్వం తనది. తోడి పిల్లలతో ఫ్రీగా మసిలేది కాదు. ఆడాలని పాడాలని

ఉండేదికానిఅదేమిటోబెరుకుగా ఉం ఏదో వానాకాలం చదువు
లానే సాగింది స్కూల్ చదువు, పాటలలో చొరవ తక్కు-
వైనట్టే చదువులోనూ చురుకుదనం తక్కువే. చదివితే రాదని
కాదు. ఏమిటో బాగా చదవాలని అ పించేది కాదు, చిన్న తర
గతుల్లో పూర్తిగా ఫెయిల్ మ క్కలే, బావగారు టీచరు
కాబట్టి ఏదో సిఫార్సులతో ఒక్క- రగతిలో రెండేళ్ళు కూల
బడే అవస్థ పట్టలేదు. బావగారి బ లలో బడిలో చదివే అవ
కాశమే పోయింది, చివరికి ఎలా యితేనేం పద్దెనిమిదో ఏట
వైశ్రివేటుగా పరీక్షకు కట్టి మెట్రి క్యులేషన్ అనిపించుకొంది
పూర్తిగా అత్తెసరు మార్కులతో:

ఈ మధ్యలో జరిగిన విచిత్ర మిటంటే పాఠ్యపు
స్తకాల కంటే సాహిత్య పఠనం క్కువగా జరిగింది!
బావజగత్తు విస్తృతమైంది, విం గా. ఆకర్షణీయంగా
మెదిలే ఊహలకు అక్షర రూపం ఆకృతి నివ్వాలన్న
తపన పరీక్షకు వెళ్లేనాటికే చిన్న వయిత్రిని చేశాయి.

మామూలు సాంసారిక ప పలకు విరుద్ధమైనఊహలు,
ప్రేమంటే ఒక స్వచ్ఛమైన అభిప్రా పం బలపడ్డాయి మనసులో
పెళ్ళక్కర్లేదంది.

ఫలితంగా తిట్లవర్షం.

"మఠంలో చేరుతుందా ? ' నాన్న కోపం.

"పెళ్ళికాకుండా ముసలిది వి కావడం నీకు చిదా
నందంగా ఉంటుందేమో ? కాని ఆ టి కెంతమచ్చో తెలుసా ?
గతిలేక పెళ్ళిచెయ్యడం లేదని వ సు అపనింద. " అన్న
య్యాల ఆడిపోత,

"సంసారంలో ఉండీ గినివికా. అది గొప్ప. "
అమ్మ సవాల్.

"నీమండే మీ అక్కకు గం, నీ పెళ్ళి చింతతోనే
అది మంచమెక్కుతుంది. " బావ రి నిష్ఠూరం.

"ఇంకేం పెళ్ళి ? " స జపు వెక్కిరింత. వాళ్ళ
దృష్టిలో ఇరవైమూడేళ్ళకే పె వయసు దాటిపోయినట్టు
ఎగతాళి.

అక్క ఆర్భాటం సరేస మధ్యమధ్యా ఏడుపులూ.
తిట్లూ, ప్రాధేయపడడమూ.

"నీ కడుపునో నలుసుప తే.... చాలు: నేను నిన్ను
పెంచినందుకు సార్థకత, నిన్ను కింటిదాన్ని చేస్తే గాని....
మనివ్విలా నా కళ్ళముందుండకు. పె చేసుకో. లేకపోతే ఎక్కడి
కైనా వెళ్లిపో. చచ్చావనుకొని.. ' తనేదో నడవరానిబాట
నడుస్తున్నట్లు! ఉండవలసిన తీ రో ఉండనట్టు! ప్రపంచ
ధర్మాన్ని అతిక్రమించిన తెగినమని లా—చిన్నచూపు చూచి.
విషపుమాటలు విసిరి తనమార్గంలో భయోత్పాతాలు సృష్టించి
—పెళ్ళిమాటలకు తలఒగ్గేట్టు చే ు,

తరువాత శారదా రామక్క ల జీవితం ఆదర్శంగా
చూపి! అలాంటి జీవితం అర్థించి థర్తముందు. తోడిమను
షులముందు అపహాస్యం పాలై శ చంపుకొని ప్రకృతి
ధర్మానికి అంకితమైపోయింది చివ ,

కాని. ఆ నాటి తపనకూ, ఈనాటి జీవితానికి సాపత్యం కుదరక తనుపడే ఆవేదన గుట్టుగా భగవంతుడిముందు నివేదించుకోవడం తప్ప. లోకాతీతంగా ప్రవర్తించే సాహసం మాత్రం ఎప్పుడూ చేయలేదు.

మనసుకు ఊరటగా ఇద్దరు పిల్లలు.

కాలక్షేపానికి వ్రాసిన వ్రాతలు ప్రఖ్యాత రచయిత్రిని చేయకపోయినా మంచి రచయిత్రి అనిపించుకొనేట్టు చేశాయి.

బుద్ధి తక్కువగానో: ఖర్మ పేరితంగానో తమ పెళ్ళి చేసుకొని పొరపాటుపని చేశాననుకొన్నా. మనసంతా తనకు పుట్టబోయే పిల్లలమీద పెట్టుకొన్న అక్కయ్యకోరిక తీర్చగలిగా నన్న తృప్తి ఉంది పిల్లల్లోపడి ఆవిడ చాలామట్టుకు పడక వేయడం తగ్గిపోయింది. సుస్తీ ఎక్కువై పడుకొన్నా పెద్దవాడు జుట్టుపీకి: వీపుమీద బాదేసి, దుప్పటి లాగేసి! — లేచే దాక వదలడు

వృద్ధాప్యానికి సహజమైన అలంకారం. కీళ్ళనొప్పులని, వాతపట్లని. వెన్నెముక తిమ్మిరని—ఏదో ఒక గొణుగు ధస్త మాపమూఉండేదే. కాని ఈ దగ్గు ఆవేశించి మూడేరోజులైంది. దగ్గులో రక్తంకూడా పడింది. కుడివైపు ఎదలో నొప్పిగా, పచ్చిగా ఉంటుందట. పేడివల్లకూడా ఇలా కావచ్చునేమో.

చాలా ఆందోళనగా ఉంది శాంతకు. దైవం చల్లని వాడు కావాలి. మరోమాట చెవిలో పడకూడదు, అసలే గుండె జబ్బు మనిషి: ఎన్నిరోగాలొచ్చినా చికడనిమనిషి ఈ మధ్య చిక్కి నల్లబడుతూంది,

ఆమె కేదైనా అయితే భరించలేననిపిస్తూంది శాంతకు. పెద్దబ్బాయి నాని పూర్తిగా పెద్దమ్మకే అలవాటు. తిండి: ఆటా పాటా. పడకా అన్నీ ఆవిడదగ్గరే, ఆమె ఒకక్షణం కనిపించక పోతే అంతా వెతుక్కొంటాడు వాడు. ఏడాదికే మరోబాబు ఒళ్లోకి రావడంతో పెద్దవాడిని ఇంతకూడా పట్టించుకోలేదు తను. ఇంకా మాటలు రాకపోయినా వాడితత్వం వాడి సైగలు అన్నీ పెద్దమ్మకే ఎరుక. తను పెట్టినా తినడు, తను పిలిచినా దగ్గరికిరాడు వాడు. చివరికి మంచినీళ్ళు తాగాలన్నా—బిందె లోంచి ఎవరు ముంచిచ్చినా .... అది పెద్దమ్మచేతే తాగాలి వాడు. పెద్దమ్మకేదైనా అయితే వాడి చిన్నిహృదయం ఏం కావాలి ?

ఇన్నేళ్ళువచ్చినా. ఇద్దరుబిడ్డల తల్లిఅయినా ఓ నెల రోజులు ఆవిడను వదలిఉండలేదు తను ! శ్రీ వారికి ఇక్కడే ఉద్యోగం. అంతా ఒకదగ్గరే ఉన్నారు, ఇంచుమించు పెళ్ళయిన దగ్గరనుండీ, చూడుచూడుమన్నట్టు ఈ విషమస్థితిలోనే తమ ఇక్కడనుండి వెళ్ళిపోవలసి వచ్చింది. మహబూబ్‌నగర్ బదిలీ అయి ఆయన ముందుగా వెళ్ళి ఇల్లదీ చూచివచ్చారు. బాబుకు అయిదోనెల పడుతూనా వచ్చేయమనిచెప్పి తిరిగివెళ్ళిపోయారు. మూడురోజులే ఉంది తన ప్రయాణం. అక్కయ్యకి ఆయాసం. అక్కయ్యను తనతో తీసుకువెళ్ళి వారం పదిరోజులు ఉంచుకొని, వానిని వెంటయిచ్చి పంపాలనుకొంది. బాగా సంకట పరిస్థితి వచ్చిపడింది.

మధ్యాహ్నం ఒకటిన్నరా, రెండు అవుతుందేమో, ఎండ నిప్పులు చెరుగుతూంటే టాంగా లోంచి దిగారు శాంత, శాంత అక్కయ్యా—చెరో పిల్లాడితో డ్రాయింగ్‌రూమ్‌లో ఎవరినో పరీక్షిస్తున్నారు. పక్క ద్వారంగుడా లోపలికి వెడుతూనే సాదరంగాఆహ్వానించింది డాక్టరు సతీమణి—"రండి" అంటూ.

డాక్టరు కుటుంబంతో శాంతకు రచయిత్రిగానే పరిచయం ఏర్పడింది ఏదో సందర్భంలో. అపరిచయం కొద్ది కొద్దిగా స్నేహంగాకూడా మారింది ఈ మధ్య. ఉద్యోగరీత్యా వచ్చారు ఈ డాక్టరు. ఎప్పుడు బదిలీ అయి వెళ్ళిపోతారో తెలియదు. ఎంతపరిచయ మున్నా ఈ వేళ ఉండీ రేపు పోయే వాళ్ళు కాబట్టి ఈయనదగ్గరికి ఎక్కువగా ట్రీట్‌మెంటుకు వెళ్లే వాళ్ళుకాదు శాంతావాళ్ళు. మరొక డాక్టరుదగ్గరికి వాళ్ళారని తెలిస్తే ఎప్పటికీ ఉండే ఫామిలీ డాక్టరుకు కష్టంగా తోచవచ్చు నేమో. ఏదో పిల్లలకు చిన్నచిన్న సుస్తైతే అప్పుడప్పుడూ వెళ్ళి చూపించేవాళ్ళు.

ముందు ఫామిలీడాక్టరు హాస్పిటల్‌కు వెళ్ళి అయన లేనని తెలిగానే —ఇంతదూరం వచ్చి ఊరికేపోవడం ఎలాగని ఇక్కడ దిగాడు.

ఈ డాక్టరు టి, బి. స్పెషలిస్టుకూడా సౌమ్యుడు. సేవా తత్పరత కలవాడు. అన్నిసంగతులు నిదానంగా విచారించి శ్రద్ధగా ప్రిస్క్రైబ్ చేస్తారు,

జంబుఖానావేసీ కూర్చోజేసి, "ఎప్పుడు వెడుతున్నారు? ఇల్లు చూచారా అక్కడ ?" అని అడిగిందామె.

ఎల్లుండి ఆదివారమే ప్రయాణం ఇల్లు వసతదీ బాగుంటుందట. ఇంటిముందు వెనకాకూడా మొక్కలు పెట్టుకోవచ్చునన్నారు ఆయన; "

డాక్టరునుండి కబురువచ్చింది. శాంతఅక్క లోపలికి వెళ్ళి పది నిమిషాల తరువాత తిరిగివచ్చింది పాలిపోయిన ముఖంతో: ఇంజక్షన్ ఇచ్చినట్టున్నారు డాక్టరు. చేతిని రుద్దుకొంటూ వచ్చింది,

"ఏమన్నారు ?" ఆత్రంగా అడిగింది శాంత.

"అనుకొన్నదే. టి. బి: అన్నారు. నెలరోజులు వరుసగా ఇంజక్షలు తీసుకోకపోతే లాభంలేదన్నారు పూర్తి విశ్రాంతిగా ఉండాలట. పిల్లల్ని దగ్గరికి రానివ్వక పోవడం మంచిదట." చివరిమాటచెబుతూంటే శాంతగొంతు పట్టేసింది.

తరువాత శాంత వెళ్ళింది, చినాకిని డాక్టరు భార్యకు అందించి,

"కూర్చొండి. బాగున్నారా?" కుర్చీచూపి, కుశల ప్రశ్నల తరువాత. "అక్కయ్యకు టి. . అని అనుమానంగా ఉంది చాలా జాగ్రత్తగా ట్రీట్‌మెంట్ జరగాలి ఉమ్మిపరీక్ష అదీ అన్నీ అయాక—నిర్ధారణగా తేలితే ఆవిడగది ప్రత్యేకంగా ఉంచడంమంచిది. పిల్లల్నికూడా దగ్గరికి పంపకూడదు." ఆగి ఆగి నిదానంగా చెబుతున్నారు. డాక్టరు ఫాన్‌గాలికి కొంత వినిపించింది. కొంత వినిపించడం లేదు.

ఆమె బ్రతుకు, ఆమె ఆనందం అన్నీ పిల్లల మధ్యే ఇదివరకు ఒంటరితనమే ఆమెను ఎంతగానో పీడించి పీడించి జబ్బుపాలు చేసింది. ఇప్పు డీ పిల్లలమధ్య కాస్త తెప్పరిల్లి కులాసాగా తిరుగుతూంటే ఆమెను ఓ గదిలో పారేయడమా? అంతకంటే చావేముంది ఆమెకు ?

"ఉదయంపూట హాస్పిటల్‌కు వస్తే ఇంజక్షన్ ఇస్తాను. టాబ్లెట్లుకూడా ఇస్తాను."

"మేం ఆదివారం వెడుతున్నాం. అక్కయ్యను నాతో తీసుకువెళ్ళాలని...."

"ఇప్పుడు అశ్రద్ధచేస్తే లాభంలేదు. దగ్గు ఎక్కువై నప్పుడు పెద్ద రక్తనాళం పగిలిందంటే మరి చాలాకష్టం. అక్కడ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామంటే అది వేరే విషయం.

ప్రస్తుతం డబ్బిచ్చి ట్రీట్‌మెంటు చేయించుకోగల పరిస్థితిలో లేరు తాము. బావగారి పెన్షన్‌డబ్బులు తప్ప మరో ఆధారం లేదు. అక్కయ్యావాళ్ళకు. తమ పరిస్థితి అంతంతంగానే ఉంది. సంసారమనే పుష్పక విమానంలో ఒక అవసరం ఉందంటే మరోఖర్చు చోటుచేసుకునే కరువురోజు లివి. మరోమార్గం లేదు. తమఇంటి పరిస్థితులన్నీ డాక్టరుకు తెలుసు.

అందుకే అన్నారు. డాక్టరు తిరిగి: "ఇక్కడ నేను పనిచేస్తున్నానని కాదు గాని, ఇక్కడ హాస్పిటల్‌లో ఉన్నన్ని మందులు అక్కడ హాస్పిటల్‌లో లేవు. ఓ నెలరోజులు అయ్యాక అలాగే వెంట తీసుకువెడుదురు గాని. ప్రస్తుతానికి ఇక్కడే ఉంచండి."

మరో రెండుమూడు మాట లయ్యాక ఇవతలికి వచ్చేసింది శాంత.

ఇంటికి వచ్చేటప్పటికి బావగారు గదిలో పట్టెమంచం మీద ఏదో నవల చదువుకొంటున్నారు. మామూలుగా అడిగారు. "డాక్టరు ఏమన్నాడు ?"

శాంత అక్క ముఖం కఠినంగా, నిరసనగా మారిపోయింది. లోలోపలే పళ్ళుకొరుక్కుంది.

శాంతే చెప్పింది.

పెద్దగా ఆతృత పడుతున్నట్టు, వ్యధపడుతున్నట్టు కనిపించలే దాయన. ఉద్యోగం ఉన్నన్నాళ్ళూ ఏదో ఖర్చుపెట్టాడు. అయిపోయింది. పెన్‌షన్ పుచ్చుకొన్నాక ఒకేటక పైసా కూడా ఖర్చుపెట్టలేదు. ఆవిడ మందులకని. ఉద్యోగం చేసి నన్నాళ్లు కడుపుకు కమ్మగాతిన్నాడు. కంటికి ఎదురుగా గుడ్డలు కట్టారు. తలదాచుకోడానికి ఓ చిన్న గూడు వేసుకొన్నారు. మరొక పైసాకూడా వెనకవేసింది లేదు. 'వచ్చే డెబ్బై ఐదు రూపాయలతో పొట్టా. బట్టా గడిచేదేమి ? మందు మాకులకు పెట్టేదేమి ? దేవుడు ఎలాపెడితే అలా జరుతుంది' అంటూ వేళకు కడుపులో ఇంత వేసుకొని, లైబ్రరీనుండి తెచ్చుకొన్న పుస్తకంతో రోజంతా విసుగులేకుండా నిశ్చింతగా గడిపేస్తారు,

ఆయన్ని అనుకోడానికి ఏముంది ? వయసుపైబడింది. పెన్‌షన్ డబ్బులకు తోడుగా ఓ నాలుగైదు ట్యూషన్‌లు చూచుకొందా మనుకొన్నా పాసుమార్కులకోసం చదివేపిల్లలు

టైర్డు టీచర్ల దగ్గరికి వచ్చే పొరపాట ని చేయబోరు. మంచి లెఖ్ఖల టీచరుగా పేరు తెచ్చుకొన్న ను గనుక ఆయన శిష్య రికం చేసినవాళ్లే ఒకరిద్దరు తవ ల్లల్ని పంపించేవాళ్లు. పెన్‌షన్ తీసుకొనేముందే కొద్దిగా క్షవాతంలా చూపించి జ్ఞాపకశ క్తిపీ. ఓపికమా తగ్గించింది. నిమిషాలు పావుగంటా చెప్పిచెప్పవట్టుగా చెప్పి పంపేసేవారు. అందుకని ఇప్పుడెవరూ రావడంలేదు. ఇహ కాలక్షేపానికి స్తకాలతో కుస్తీ పట్టి నట్టుగా ఉంటారు.

ఆయన ఉదాశీనత గుర్తించి శాంత అక్క కోపంతో చిందులు వేసింది, "నా కీ రోగం చ్చిందే మీ బావనుంచే. శాంతా ! మాటలతో మనసు కాల్చా . నా తిండి. నా సౌఖ్యం చూస్తే ఓర్వలేని మనిషయ్యాడు. ను చస్తే శని వదులు తుందని నా చావుకు ఎదురుచూస న్నాడు. ఈ తిండెలా తినడం. ఈ బ్రతుకెలా బ్రతకడం ) పూటపూటకు అన్నా నికి ఏడ్చిపోసి ఈ రోగం పాలయ్యా . ఆ మనిషికి మొదటి మంచీ స్వార్ధమే. కాకపోతే తన సౌఖ్యం తను చూచు కొంటాడా ?"

ఆవిడ ఆక్షేపణలోనూ సబ వుంది. ఉదయం ఏదో టిఫిన్. మధ్యాహ్నం నిద్రలేచాక ఏ చిరుతిండి కావాలి ఆయ నకు. ఉద్యోగం చేస్తున్న కాలంల నా అటుఇటుగా సరి పుచ్చుకొనేవా దేమోగాని ఇప్పు డ కాదు. ఇంట్లో చేయక పోతే హోటల్ నుండి తెచ్చుకొంటా ు. అసలు ఇంట్లో చేసినా ఆయనవోటికి రుచించడంలేదు. జా హోటల్‌టిఫిన్‌కు రుచి మరిగాడేమో, ఇంట్లో ఏం చేసినా 'నీ మొహంలా ఉంది ఉప్మా. నీ పాడెలా ఉంది రొట్టె ' అని విసుక్కొంటాడు. ఉద్యోగం అయిపోయాక బీడీలు, సిగరెట్లు కాల్చడం ఎక్కు వై ంది. మంచంచుట్టూ ఎంగిలిపీ ల పెంట. వంటకా లేవీ రుచించవు. మాపటికి కొ త్త కూర య చేయకపోతే మండి పడతాడు ఎన్నిచేసినా తినేది పిడికె డు కూడే ! ఆయన ఉద్యో గంలో ఉన్ననాడు మందులకని కపైసా పాడుచేయలేదు. డాక్టరు చెప్పాడని ఏవో మందులు చ్చుకొని తన అల్మెరాలో ఉంచుకొంటాడు. పామిలీ డాక్ట ఆయన శిష్యుడే. అప్పు డప్పుడూ ఏవో శాంపిల్‌బాటిల్స్ ఇ ్తుంటాడు కూడా.

అదే. అక్కయ్య చావు బతుక ల మధ్య ఉన్నట్టు కనిపిం చినా చింతాకంత పట్టించుకోడు. ఆవిడ కోపానికి బలమైన కారణం మరొకటి కూ డా ఉంది, అది జ్ఞాపకమొచ్చినప్పుడల్లా శాంతకు వింతగానే ఉంటుంది.

బావగారు రిటైర్డు కావడానికి కొద్ది రోజుల ముందు -

మరొక ఊరిలో గరల్స్ ైస్కూల్ హెడ్మాస్టరుగా ఉంటున్నారు. అక్క య్య ఇంటి దగ్గరే ఉంది, ఎప్పుడూ ఏదో ఒక మస్తీ అవుతుంటే వెనుకా ్ర వేగించడమే కదాని — ఇంటి దగ్గరే ఉండిపోయింది!

ఒకసారి సెలవులో ఇంటికి వ చ్చినప్పుడే ఆయన పక్షవాతం వచ్చి పడిపోయారు. వెంటనే డ రు దగ్గరికి తీసుకుపోవడం వల్ల వారం పది రోజుల్లో లుకోక న్నారు గాని ఈసారి ఒంటిగా




ఆయన్ని పంపించలేకపోయింది అక్కయ్య. "ఒంటిగా ఉండి ఏం వండుకొంటారు? అసలు అనారోగ్యపు మనిషి. ఒంటిగా ఉండడం.... ఏ క్షణాన ఏం జరుగుతుందో?" పతితోడిదే లోకమన్నట్టు బావగారితో వెళ్ళిన అక్కయ్య నాలుగోరోజు కల్లా ఊడిపడింది చిటపటలాడుతూ.

"ఏమైంది ? అప్పుడే వచ్చావేం ?"

"హుం, ఆరుమంది బిడ్డల తల్లిని భార్యగా సంపాదించు కోగా నాతో పనేమిటే అక్కడ ? షష్ఠిపూర్తికి పైలా పచ్చీస్ ప్రేమ వ్యవహారమైతే అక్కడ?"

నిదానంగా సంగతి తెలిసింది, ఎవతో తురకది ఆరుమంది బిడ్డల తల్లి. భర్తను వదిలేసింది. ఈయనగారి బడిలో ఫరాష్‌గా పని చేస్తూంది. ఇంటిలో కూడా అదే పని చేస్తూంటుంది. అక్కయ్య వెళ్ళిన రోజే అసలు సంగతి పసిగట్టేసింది. ఇంటి వాళ్ళూ, ఆ యింటి పక్కలవాళ్లూ కూడ ఏదో చెప్పిన కడుపు బ్బరం తీర్చుకున్నారు. దానికి ఏవేవో కొనిపెడతాడని, దానికి పిల్లలకూ బట్టలు ఇప్పిస్తాడని....

ఏవేవో అక్కయ్యముందే ముసిముసినవ్వులు, సరాగాలు....

నాలుగూ దుపిపేసే ఆవిడ బస్సెక్కిందట.

"ఆ కాలూ చెయ్యీ పడిపోయే అవస్థ ఊరికే రాలేదు. ఆ ముండను తగులుకుని."

తనకెందుకో "తెగిన తీగెలు" నవల గుర్తువచ్చింది, అందులో కథానాయిక తండ్రివృద్ధాప్యంలో, వెంకమ్మను కూతుళ్ళ మీదా తిరగబడడం ఆదీ చదివి" చూచుకుని ఉంటారు అలాంటి వృద్ధయువకులు అనుకుంది.

"చేతి ఖర్చులకని ఒక పది రూపాయల కడిగినా ఒక్క నాడూ ఇచ్చిన పాపాన పోలేదు. దాని మొహాన ఏదో తిట్టిం. అడిగిన వేళావిశేషం కొద్దీ ఇచ్చినా పైసా పైసాకు ఖర్చు వివరం చెప్పాల్సిందే, ఆవిడచేత్తో ఏ ఖర్చు పెట్టినా దండుగగా తగలేసినట్టే లెఖ్ఖ ఆయనదృష్టిలో.

కాపురం చేసినన్నాళ్ళూ ఆర్థికస్వాతంత్ర్యంలేక, అసలు ఎందులోనూ స్వాతంత్ర్యం లేకుండానే చేసింది. ఈ ముసలి

తనాన తురకదానికి చీరలనితగెస్తున్నాడంటే మండదూమరి?

తరువాత నెల రోజులకే రిటైర్డు అయి ఇల్లు చేరాక అక్కయ్య సాధింపులకు, దెప్పిపొడుపులకు కొరత.

ఆ రాత్రి తన చేతులతో అక్కయ్యకు వడ్డించింది శాంత.

"ఇదివరకులా కాదు. ఒకపూట తినీ, ఒకపూట తినకా.... ముక్కుకు మూడుమెతుకులు రాసుకొని లేస్తేకాదు, నువ్వు నానికోసమైనా బ్రతకాలి.'' రుద్ధకంఠంతో అంది

"నాకిప్పుడే చావాలని లేదు. నాకు బ్రతకాలని ఉంది. నాని పెరగాలి. పెద్దవాడు కావాలి. ప్రయోజకుడు కావాలి. వాడి పెళ్ళిచేసి వాడి కాపురం చూసి పోవాలి. నాకిప్పుడే చావాలని లేదు.'' హీన స్వరాన అంది శాంత అక్క.

నవ్వొచ్చింది శాంతకు. ఎక్కువగా దైహికమైన బాధ వచ్చినప్పుడల్లా 'దేవుడా నన్ను తీసుకుపో' అని మొరపెట్టుకునేది. దేహబాధ భరించలేక పొంగే ఏటిలో పడి చచ్చి పోతాననేది. ఎవరితో చెప్పకుండా తీర్థయాత్రలకు వెళ్ళిపోతానని బెదిరించేది. ఏ మహానుభావుడో తన శారీరకమైన బాధను పోగొడతాడని. ఏ తీర్థంలోనో తన జీవితాన్ని చాలించుకుంటే సద్గతి కలుగుతుందని ఆవిడ ఊహలు. కోరికలు కోటలు దాటితే కాళ్ళు తంగెళ్ళు కూడా ఎరగవని అన్నట్టు ఉంటాయి. ఆమె మాటలు. ఇల్లు విడిచి నాలుగు అడుగులు వేయాలంటే కాళ్ళు పట్టేసి అడుగులు ముందుకు పడని మనిషి కాలినడకన తీర్థయాత్రలు చేస్తుందట. ఏ దేవస్థానంవాళ్ళ కబళంతోనో జీవితాన్ని గడుపుకొంటుందట. అలా మాట్లాడడంలో ఆమెకుండే వెర్రి ఆనందమేమో, కలిగే తృప్తి ఏమోగాని ఇవతలి వాళ్ళ మనసుల కెంత రంపపుకోత?

"నాకు ఎంత మాత్రం బ్రతకాలని లేదు. ప్రపంచంమీద నాకెంత మాత్రం వ్యామోహం లేదు.'' అని ఎన్నోసార్లు వేదాంతం మాట్లాడింది!

మనిషి వేదాంతి అయినంతమాత్రాన మృత్యువును ప్రేమించడం ఎంత అరుదైన సంగతి?

బ్లడ్‌ప్రెషర్ చేతో గుండెజబ్బు చేతో చనిపోతున్నట్టుగా చేసి అప్పగింతలు పెట్టిన సంఘటనలెన్నో ఉన్నాయి. ఆవిడ అస్థానవడం బాగా అలవాటైపోయి అట్టే హంగామాచెయ్యడం మానేశారు. కాని. టి. బి. అని తెలిసేప్పటికి గుండె చెదిరినట్టయింది శాంతకు. మంచి మందులు పడాలి. మంచి ఆహారం పడాలి. మనిషి నిర్విచారంగా వుండాలి. చివరిది మరీ అసాధ్యం. ఇంట్లో ఎప్పటికప్పుడు ఆర్థికమైన ఇబ్బందులు. బావగారి విశ్వామిత్రకోపం. క్షణ క్షణం ఏవో గిల్లికజ్జాలు పెట్టుకొని ఇవతలి వాళ్ళకుకూడా మనశ్శాంతి లేకుండా చేస్తుంటారు. అవిడకు ఎక్కడనుండి వస్తుంది మనశ్శాంతి?

డాక్టరు మాటలో కూడా అంత నమ్మకం కలగడం లేదు శాంతకు. మనిషి అంతగా చిక్కి శల్యం కాలేదు. చూడడానికి ఓమాదిరి ఆరోగ్యంగానే అగుపడుతుంది. ఈ దగ్గయినా మూడు రోజులనుండె. డాక్టరు టి. బి. స్పెషలిస్టు కాబట్టి అలా చెప్పాడా! వాక్కరే పొరబడితే ఎంత మంచి మాట?

శాంతకు తన ప్రయాణం ఒక సమస్య అయిపోయింది. ఆదివారం ప్రయాణం నిర్ణయం చేసి శ్రీవారు ముందు వెళ్ళిపోయారు. అక్కడ ఆయన ఎదురు చూస్తుంటారు. ఇక్కడీ సంకట పరిస్థితి.

ఇద్దరు పిల్లలను తీసుకొని తనొక్కతే వెళ్ళలేదు. వెళ్ళినా పెద్దవాడు పెద్దమ్మ గురించి బెంగ పెట్టుకోగలడు. వాడిని ఇక్కడే వదిలిపోడానికి ఆవిడ ఆరోగ్యం బాగుండలేదు. అసలీ పరిస్థితిలో ఆవిడను వదిలి పోడానికే మనస్కరించడం లేదు. ఆయన ఎదురు చూస్తుంటారు కొత్త ఊళ్లో!

చివరికి తల్లి వచ్చి దిగబెట్టి మాసటివరకు తిరిగివచ్చేయడానికి నిర్ణయమైంది. ఇక్కడ శాంత అక్కకు చేయడానికి ముసలాడే దిక్కు. పిల్లలు ఆవిడకు చేయడంబోయి ఆవిడేపిల్లలకు చేస్తుందంటే వెనకటితరం వాళ్ళు గట్టివాళ్ళు కాక మరేమిటి? ఒక్కరోజూ ఆమెకు విస్తరివేసి వడ్డించలేదెవరూ. డెభ్భయ్యేళ్ళు వచ్చినా ఆమే ఎంతమంది వచ్చినా వండివార్చి వడ్డించగలదు.

అతి ప్రయత్నంతో కంటనీరు ఆపుకుంటూ చెల్లెలు నుదుట కుంకుమ పెట్టింది శాంత అక్క. గుండె తరుక్కుపోయింది శాంతకు. ఆ దీనవదనంలో నవ్వు మాయమై ఎన్నాళ్ళయిందో. ఆవిడ మనస్ఫూర్తిగా నవ్వినప్పుడు-అంత అందంగా ఉండదు. ఆమెరాళ్ళుదొర్లినట్టుగా పెద్దగా నవ్వుతుంది. పళ్ళన్నీ బయటపెట్టి ఆ నవ్వు చూచి ఎన్నాళ్ళయిందో? ఈమధ్య మరీ కృశించి పోతోందామె.

దారిపొడుగునా కళ్ళనీళ్ళు తుడుచుకుంటూనే ఉంది శాంత. తనను సాగనంపి నోట్లో గుడ్డకుక్కుకొని ఏమూల కూలబడి పోయిందో ఏమిటో. రాత్రి పక్కలో నాని లేకపోతే ఆమెకు నిద్రపట్టదు. ఎక్కడికైనా బయటకువెడితే వాడు చంకలో లేకపోతే కాళ్ళు చేతులూ తెలిపోయినట్టుగా ఉంటుందట. నాని లేకుండా ఎలా పొద్దుగుంకుతుందో ఏలా తెల్లవారుతుందో తెలియదు!


నాని పెదనాన్న చంకనెక్కి-ఉషారుగాటక్కులుచూస్తున్నాడు. వాడికి తెలియదు పెద్దమ్మను విడిచి మరో ఊరు వెడుతున్నామని.

బస్సు కదులుతుంటే కళ్ళనీళ్ళు పెట్టుకొన్నారు శాంత బావగారు. 'బుడ్డయ్యా, పోతున్నావా' అంటూంటే కంఠం రుద్ధమైంది. నాని పెదనాన్నకుకూడా బాగా అలవాటు. వాడిఎడబాటు ఆయనకుకూడా కష్టంగానే ఉంది.

ఏమిటో, చిత్రమైనమనిషి! మనిషి కోపిష్టికాదు, ఒకరు సరదాగా మాట్లాడుకోటంగానీ, నోటినిండా నవ్వుకోడంగాని

చూచి ఓర్చేమనిషి కాదు. త
నవ్వడు. ఒకరి నవ్వు సహిం చడ
మాటలో మృదుత్వంలేదు. ఎవరి
నమ్మడు. జీవితంలో మనసి
ఎవరితోటీ స్నేహంచేసి ఎరుగడ
ముక్కుకుసూటిగా పోవడమే మం
పద్ధతి ఆయనకు. ప్రతిదానికీ ప
విరుపు మాటలు. ఏమాట మాట్లాడి
బోడివెత్తిన టెంకాయ కొట్టినట్టు
ఉంటుంది. జన్మలో ఒకరిని మెచ్చుకో
ఎరగడు.

హృద్రోగంతో ఏకాఏకీ చిన్న
మ్మడు పోయాడని తెలిసినా చన్నీ
స్నానం చేసి నిర్విచారంగా తనగది
పుస్తకంచదువుకొంటూ పడుకొ
వాడు! ఇప్పుడీ పసివాడీ ఎడబాటు
కళ్ళు చెమర్చుతున్నాయంటే —
కలలో శిరీషాలు పుడతా యన్న మా




"పోతూనే వెంటనే ఉత్తరం వ్రా యి."

"ఈ అక్కకు చెప్పు. ఇంజక్షన్ తప్పిడవవద్దని. బెంగ పెట్టుకోవద్దని చెప్పు. వారం రోజులు పోయాక వస్తాను. ఆయనతో సంగతి చెప్పి నేను వచ్చే లేకపోయినా, నువ్వొస్తే వానిని పంపిస్తాను,"

బస్సు కదిలిపోయింది. నాని సంతోషంగా కిటికీలోంచి అవతలికి చూస్తున్నాడు. వాడి చిన్న మనసుకు తెలియదు ఈ బస్సు తనను పెద్దమ్మకు దూరంగా తీసుకు పోతుందని.

మనస్సంతా కలచినట్టుగా ఉం శాంతకు. పిల్లలు లేరు. పురిటిలోనే అమ్మకు సుస్తీచేస్తే అ — అన్నీ చూచుకొనేదట. అప్పుడు అమ్మ అక్కయ్యల ఇళ పక్కపక్కనే ఉండేవట. ఓ యిలా వచ్చి అమ్మ తనకు పాలిచ్చిపోయేదట! అలా అక్కయ్యదగ్గర పెరిగింది తను. అ ప్పుడేదో ముద్దుకే పెంచుకొన్నా మరో ఆధారం లేనివాళ్ళకు న్యాయంగా తను ఆధారం కావాలి వాళ్ళకు, ఇప్పుడు. కాని ఆడ పిల్ల. ఒకింటిదై ంది. ఏదో సానుభూతి చూపడం తప్ప ఈ వ్య వస్థలో వారి అవసరాలు తీర్చి అన్ని విధాలా ఆదుకోగల అవకాశం తక్కువ. ఆయనది గవర్నమెంటు సర్వీసు. ఎల్లకాలమ వాళ్ళదగ్గరే ఉండిపోవడం కుదరదు. వాళ్ళనే వచ్చి తమదగ్గర ఉండిపొమ్మంటే వాళ్ళ అభిమానం ఒప్పుకోదు, 'వచ్చి ఆడపిల్లపంచనపడి ఉండడమా? అంటారు. పెంచుతూ పెంచుతూ ఆడపిల్లనుపెంచి పొరపాటు చేశారు వాళ్ళు. ఎలా పెరిగేదానో్న, ఎక్కడ పడేదానో్నగాని ఈ సంకటస్థితి ఎదుర్కోవలసి వచ్చేదాన్ని కాదు.

పుట్టెడు అనారోగ్యంతో ఉండగా వాళ్ళను వంటరివాళ్ళను చేసి వెళ్ళిపోవడం నిజంగా అమానుషంగా తోస్తుంటే శాంతకు ఊరటగా ఉన్న ఊహ ఒకటే-'ఏమో! ఆయనేం పరిష్కారం చెబుతారో ఈ సంగతి వింటే. ఇతరుల కష్టసుఖాలుగుర్తించే హృదయమున్న మనిషే!'

* * *

ఇది కల్పనతో అల్లిన కథకాదు. ఇందులో పాత్రలు రచయిత్రి కుటుంబ సభ్యులే. వాస్తవికత కావాలని గోల పెట్టే పాఠకులు ఈ రచనను ఎలా స్వీకరిస్తారో, మరి!

